www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 15 సెప్టెంబరు 2025

నేడు యధావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) సేవలను మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈ నెల 15వ తేదీ సోమవారం ఉదయం పది గంటల నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల, డివిజనల్, మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చని తెలిపారు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్ https://meekosam.ap.gov.in ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల స్థితి సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చని పేర్కొన్నారు.

అక్రమ చేపల చెరువులపై.. దొంగాట..!

ప్రభుత్వ భూమి ఉన్నట్లు నిర్ధారిస్తూ చేపల చెరువుపై అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు

'ఆ చేపల చెరువులో ప్రభుత్వ భూమి ఉందని నిర్ధారణ అయ్యింది. ప్రభుత్వ పంట బోదెకు సంబంధించి హద్దులు నిర్ణయించి రెవెన్యూ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. ఆ చెరువులో చేపలు పట్టుకునేందుకు మత్స్యశాఖ అధికారులు ఇచ్చిన గడువు సైతం ముగిసిపోయింది. చెరువు పూర్తిగా ఖాళీ అయ్యి నెలరోజులకు పైగా దాటిపోయింది. అయినప్పటికీ ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అధికారులు చర్యలు మాత్రం తీసుకోకపోవడం ఏంటో అర్థం కాని పరిస్థితి.' నిడమర్రు మండలంలోని అధికారులు వ్యవహరిస్తున్న తీరు విస్మయం కలిగిస్తోంది. ప్రభుత్వ భూమి ఉన్నా అప్పట్లో అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేసిన మత్స్యశాఖ అనుమతులు రద్దు చేయడంలోనూ చర్యలు తీసుకోని పరిస్థితి నెలకొంది.

- నిడమర్రు మండలంలోని అక్రమ చేపల చెరువుపై చర్యలు శూన్యం
- ప్రభుత్వ భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారుల నిర్ధారణ
- చెరువు ఖాళీ అయ్యి నెల దాటినా అధికారుల చర్యలు నిల్
- తహశీల్దార్ లేఖ రాసినా పట్టించుకోని ఎఫ్‌డిఒ
- అప్పట్లో మత్స్యశాఖ అడ్డగోలు అనుమతులు, నేడు వెనుకంజ
- విచారణలో తప్పు తేలినా కొనసాగుతున్న ఎఫ్‌డిఒ
- ఎఫ్‌డిఒపై చర్యలపై మత్స్యశాఖ అధికారులు మౌనం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నిడమర్రు మండలం అడవికొలను గ్రామం తిమ్మారావుగూడెం రెవెన్యూ పరిధిలో 148 నుంచి 163 సర్వే నెంబర్లలో దాదాపు 70 ఎకరాల చేపల చెరువు ఉంది. ఈ చేపల చెరువులో సర్వే నెంబర్ 159-4లో పంట బోదెకు సంబంధించి 94 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. అప్పట్లో ఏమాత్రమూ పరిశీలించకుండా ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ మత్స్యశాఖ అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వ భూమి కలుపుకుని తవ్విన చేపల చెరువుపై ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ అధికారులు రికార్డులు పరిశీలించి 94 సెంట్ల ప్రభుత్వ భూమి ఉన్నట్లు తేల్చారు. ప్రభుత్వ భూమికి సంబంధించి హద్దులు నిర్ణయించి బోర్డులు సైతం ఏర్పాటు చేశారు. చెరువులో చేపలు సాగు సాగుతుండడంతో తమకు 50 రోజులు గడువు కావాలని సాగుదారులు జిల్లా మత్స్యశాఖ అధికారిని కోరారు. సాగుదారులు కోరినట్లుగా అధికారులు సమయం ఇచ్చారు. గడిచిన జులై 30వ తేదీతో గడువు సైతం ముగిసింది. సాగుదారులు చేపలు పట్టుకుని చెరువు ఖాళీ చేశారు. చెరువు ఖాళీ అయ్యిందని ప్రభుత్వ భూమిని వేరుచేయడానికి చర్యలు తీసుకోవాలంటూ గత నెల ఆగస్టు 15వ తేదీన తహశీల్దార్ జిల్లా మత్స్యశాఖ అధికారులకు లేఖ రూపంలో తెలిపారు. ఇతర శాఖల సమన్వయంతో మండల కమిటీ ముందుకు సాగాలంటూ ఎట్టకేలకు జిల్లా మత్స్యశాఖ అధికారి నిడమర్రు మండల తహశీల్దార్‌కు తిరిగి లేఖ ద్వారా తెలిపారు. తహశీల్దార్ వెంటనే స్పందించారు. అందుకు సంబంధించి యంత్రాలను ఏర్పాటు చేస్తే పోలీస్ ప్రొటెక్షన్ ఏర్పాటుతోపాటు, రెవెన్యూ అధికారులను పంపిస్తామని మండల కమిటీ కన్వీనర్ అయిన మండల మత్స్యశాఖ అధికారి (ఎఫ్‌డిఒ)కి లేఖ ద్వారా తెలిపారు. ఇది జరిగి 20 రోజులకుపైగా గడిచిపోయింది. ఎఫ్‌డిఒ నుంచి ఎటువంటి స్పందనా లేదు. దీంతో రెవెన్యూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఎఫ్‌డిఒ అదిగో.. ఇదిగో అంటూ కాలక్షేపం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎఫ్‌డిఒ ఉద్దేశపూర్వకంగానే తాత్సరం చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు కలిసి ప్రభుత్వ భూమిని కాపాడాల్సి ఉండగా ఎవరికి వారు తమకు పట్టనట్లు వ్యవహరించడం వెనుక కారణాలు ఏమిటో తెలియని పరిస్థితి. ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అప్పట్లో అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేసిన మత్స్యశాఖ అధికారులు వాస్తవం తేలిన తర్వాత సైతం చెరువు అనుమతులు రద్దు చేయకపోవడం ఏమిటో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

తప్పు చేసినట్లు తేలిన అధికారే కొనసాగింపు

నిడమర్రు మండలంలోని మత్స్యశాఖ అధికారిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తడంతో మత్స్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు విచారణకు ఆదేశించారు. కైకలూరు మత్స్యశాఖ ఎడి రాజ్‌కుమార్‌ను విచారణ అధికారిగా నియమించారు. ఆయన విచారణలో నిడమర్రు మండల ఎఫ్‌డిఒ అధికార దుర్వియోగానికి పాల్పడి తప్పు చేసినట్లు నిర్ధారించారు. విచారణ నివేదికను మే 24న జిల్లా మత్స్యశాఖ అధికారికి అందజేశారు. మత్స్యశాఖ అధికారి ఆ శాఖ కమిషనర్‌కు పంపించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు. ఆ లేఖలో అధికార దుర్వినియోగానికి పాల్పడంతోపాటు, మత్స్యశాఖ ప్రతిష్ట దెబ్బతీసినట్లు పైఅధికారులకు తెలిపారు. విచారణ నివేదిక అంది నెలలు గడిచినా ఇప్పటి వరకూ మత్స్యశాఖ అధికారులు చర్యలు తీసుకోలేదు. తప్పు చేసినట్లు తేలిన అధికారే ఇప్పటికీ అక్కడ విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. ఇప్పుడు అదే అధికారి అక్రమ చేపల చెరువుపై చర్యలు తీసుకోవడంలో తాత్సారం వహిస్తున్న పరిస్థితి నెలకొంది. తప్పు చేసినట్లు తేలిన అధికారిపై ఇప్పటి వరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదో మత్స్యశాఖ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

మండల కమిటీదే బాధ్యత

బి.నర్సయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి

ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న చేపల చెరువును ఖాళీ చేశారు. ఇదే విషయంలో మండల కమిటీ ఛైర్మన్ తహశీల్దార్‌కు లేఖ రూపంలో తెలిపాం. మిగిలిన శాఖలు సమన్వయంతో ఆ చెరువుపై మండల కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంది. జిల్లా మత్స్యశాఖకు సంబంధం లేదు. చెరువు ఖాళీ చేసి అప్పగించే బాధ్యతను జిల్లా మత్స్యశాఖ పూర్తి చేసింది.

ప్రదర్శనలో పాల్గొన్న నేతలు, కార్మికులు

పోరాటాలతోనే హక్కులు సాధన

సిఐటియు 13వ జిల్లా మహాసభలో రాష్ట్ర నేతలు

భారీ ప్రదర్శన, నినాదాలతో దద్దరిల్లిన నూజివీడు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలమని, లేకపోతే పాలకులు, కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేదని, కార్పొరేట్ శక్తుల కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్ అన్నారు. రెండు రోజుల నుంచి జరుగుతున్న ఏలూరు జిల్లా సిఐటియు 13వ మహాసభ సందర్భంగా పెద గాంధీ బొమ్మ సెంటర్ నుంచి భారీ ప్రదర్శన సాగింది. ఈ ప్రదర్శనలో జిల్లా, రాష్ట్ర నాయకులు అగ్రభాగాన నిలిచారు. జిల్లా నలుమూలల నుంచి ప్రతినిధులు, నూజివీడు చుట్టుపక్కల మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్మికులు తరలివచ్చారు. ప్రతినిధులు సభలో స్కీమ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ సమస్యలపై, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై, రవాణా కార్మికుల, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై, ఇఎస్ఐ హాస్పటల్ నిర్మించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌లు అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. దీని ప్రకారం సమ్మె చేయడమే కాదు, యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా తమ భావాలను తెలపడం కూడా సమ్మె కిందికే వస్తుందన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయాల్సిన కార్మిక శాఖ అధికారులు వాటిని నవ్వుల పాలు చేశారని తెలిపారు. ప్రభుత్వానికి సామాజిక, రాజకీయ బాధ్యత లేదని, కార్మిక చట్టాలకు రక్షణ కల్పించే అంశాలను కార్మిక కోడ్‌లు నీరు గార్చాయని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం నుండి అమల్లో ఉన్న 40 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్‌లుగా మోడీ ప్రభుత్వం తీసుకోస్తోందని తెలిపారు. కార్మిక శాఖలో ఉద్యోగుల సంఖ్య తగ్గించి, దాన్ని నామమాత్రంగా మిగిల్చి, కేవలం పరిశీలన చేసే సంస్థగా తయారు చేశారని తెలిపారు. మోడీ పాలనలో 29 కార్మిక చట్టాల్లో కార్మికులకు రక్షణగా ఉన్నవి ప్రస్తుతం పూర్తిగా తొలగించబడ్డాయని తెలిపారు. లేబర్ కోడ్‌ల వల్ల దేశంలోని కార్మికవర్గం తీవ్రంగా నష్టపోతోందన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక, కర్షక ఐక్యతతోనే హక్కులు సాధించుకోగలమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రైతులు, కార్మికులు తమ హక్కులు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలపై రైతు సంఘాలు చారిత్రాత్మక రైతు ఉద్యమాన్ని నిర్వహించి విజయం సాధించాయన్నారు. నేడు కేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కుల హరించేలా నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం దుర్మార్గమన్నారు. కార్మిక హక్కుల రక్షణకు ఉద్యమాలే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్.నారాయణ, కెవికెఎస్.ప్రసాద్, శుక్లబోయిన రాంబాబు, పి.భారతి, నారపల్లి రమణారావు, జిల్లా కార్యదర్శులు గడిసెపల్లి రాజు, యర్నం సాయికిరణ్, ఎం.నాగమణి, మడవి దుర్గారావు, వివిఎన్.ప్రసాద్, పోశమ్మ, నాయకులు హనుమాన్లు, రాజులపాటి చంటి, శ్రీనివాస్, ఎన్.నరేష్ కుమార్, ఎవి.రమణ, కృపారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజా రామ్మోహన్ రాయ్

భారీగా ప్రదర్శన..

సిఐటియు ఏలూరు 13వ జిల్లా మహాసభ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుంచి ర్యాలీ చిన్న గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా కోట వైపు సాగింది. ఈ ర్యాలీలో అగ్రభాగాన 13 సిఐటియు జెండాలతో మహాసభకు సూచికగా నిలబడి ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలిచ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు విశాఖపట్నంలో జయప్రదం చేయాలని నినాదాలు చేశారు. వి.ఉమామహేశ్వరరావు, కె.రాజా రామ్మోహన్ రాయ్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.లింగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు జి.రాజు, పి.భారతి, నండూరి హనుమాన్లు, పద్మాంజలి, కె.శ్రీనివాస్ తదితరులు ర్యాలీ అగ్రభాగాన నిలిచి ముందుకు సాగారు.

పెరిగిన గోదావరి వరద

ముంపులోనే గుండేటి వాగు కాజ్‌వే

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని గేట్లు ఎత్తి దిగువకు వదలడంతో గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. భద్రాచలంలో శనివారం 32 అడుగులు ఉన్న గోదావరి ఆదివారం నాటికి 36.6 అడుగులకు చేరుకుంది. ఇప్పటికే గత రెండు రోజులుగా కుక్కునూరు - దాచారం మధ్య గుండేటి వాగుపై కాజ్‌వే ముంపులోనే ఉండడంతో వాగు అవతల 12 గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి. ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు వ్యాపారులు మండల కేంద్రానికి రావాలంటే చుట్టూ 15 కిలోమీటర్లు తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది



కుక్కునూరు - దాచారం మధ్య గుండేటి వాగు కాజ్‌వే పైకి చేరిన గోదావరి వరద

దిగువకు 6,05,754 క్యూసెక్కుల నీరు విడుదల

పోలవరం : అల్పపీడన ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉపనదులు శబరి, సీలేరు, మంజీర తదితర నదుల, కొండవాగులు పొంగి గోదావరిలో కలుస్తున్నాయి. దీంతో గోదావరి నీటిమట్టం పెరుగుతూ వస్తోంది. ఆదివారం సాయంత్రానికి గోదావరి నీటిమట్టం అనూహ్యంగా పెరిగింది. పోలవరం నుంచి 6,05,754 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 30.700, స్పిల్‌వే దిగువన 21.600 మీటర్ల ఎగువన కాపర్ డ్యాం ఎగువన 31.100 మీటర్లు, దిగువ కాపర్ డ్యాం దిగువన 21.150 మీటర్లు, ఎగువ దిగువ కాపర్ డ్యాం మధ్య 15.970 మీటర్ల నీటి మట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

వేలేరుపాడు రూరల్ : తుపాన్ల ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి పరివాహక ప్రాంతాలలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి 36 అడుగులకు చేరడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు రహదారులు లేక భయాందోళనకు గురవుతున్నారు. యడవల్లి వద్ద ఉన్న ఎద్దు వాగు కాజ్‌వే మునిగిపోవడంతో కోయిదా, కట్కూరు, టేకూరు, కాకిసునూరు తదితర సుమారు 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పోలవరం డిఎస్‌పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అధికారులు ఎద్దు వాగు వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించి ప్రజలు గోదావరిలోకి చేపలు పట్టడానికి, ఈతకు వెళ్లకూడదని సూచించారు. కుకునూరు సిఐ రమేష్ బాబు, వేలేరుపాడు ఎస్ఐ పి.నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కుండపోత వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం

ఏలూరులో రహదారులు జలమయం

వాహనదారుల అవస్థలు

పోలవరంలో నీటమునిగిన 250 ఎకరాలు

బుట్టాయగూడెంలో కొట్టుకుపోయిన కాజ్ వే

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆదివారం సాయంత్రం ఏలూరు నగరంపై మేఘాలు కమ్ముకుని కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా ప్రధాన రహదారులు, లోపల వీధులు వర్షపు నీటితో నిండిపోయాయి. నగరంలోని పలు ప్రాంతాలు చెరువులను తలపించాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏలూరు వన్‌టౌన్, ఆర్ఆర్.పేట, పవర్‌పేట స్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో రహదారులు జలమయం అయ్యాయి. మురుగునీటి కాలువలు ఉప్పొంగడంతో చెత్త మొత్తం రహదారులపైకి వచ్చింది. ఇప్పటికే అల్పపీడన ప్రభావంతో పైనుంచి వస్తున్న తమ్మిలేరు వరద ధాటికి కాలువకు గండిపడి బగ్గయ్యపేట, సుంకరవారితోట, బాలాజీ నగర్ ప్రాంతాలు నీట మునగడంతో తూర్పులాకులు, పడమరలాకులు ఎత్తివేసి నీటి ప్రవాహాన్ని తగ్గించి గండిని పూడ్చారు. అయితే వర్షం కారణంగా మరిన్ని ఇబ్బందులు తలెత్తకుండా మురుగునీటి కాలువలు ముందుగానే శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆదివారం కావడంతో ఏలూరు ఆర్ఆర్.పేటలో సండే మార్కెట్ పేరుతో చిరు వ్యాపారులు వ్యాపారం నిర్వహించుకుంటారు. వర్షం కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితమవ్వడంతో కొనేవారు లేక చిరు వ్యాపారులు లబోదిబోమంటున్నారు.

ఏలూరు : జలమయం అయిన రోడ్లు

బుట్టాయగూడెం : కాజ్‌వే పరిశీలిస్తున్న ఎంఎల్ఎ బాలరాజు

నీట మునిగిన 250 ఎకరాలు

పోలవరం : భారీ వర్షాలు పోలవరం మండలాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మండలంలోని కొత్త పట్టిసీమలోని పాపాయమ్మ చెరువు నిండి, ముసలగొమ్ము మురుగునీటి బోదె నిండి మూడు గండ్లు పడ్డాయి. దీంతో పాపాయమ్మ చెరువు కింద సాగయ్యే సుమారు 250 ఎకరాలు నీటమునిగాయని పాడిగట్టు రైతులు మజ్జి ఆంజనేయస్వామి, అల్లం నాగరాజు, సంధక రంగారావు, నడిపేని మాధవరావు, గేదెల పోసియ్య, బూసురోతు చిట్టిబాబు ఆవేదన వక్తం చేశారు. వరద తగ్గి గండ్లు పూడ్చితేనే నీరు బయటకు పోతుందని వారు తెలిపారు.

పోలవరం : నీట మునిగిన వరిచేలు

కొట్టుకుపోయిన కాజ్ వే

బుట్టాయగూడెం : వరదలకు బుట్టాయగూడెం మం డలం రెడ్డి గణపవరం కాజ్ వే కొట్టుకుపోయింది. పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు పరిస్థితిని ఆదివారం పరిశీలించారు. అధికారులతో మాట్లాడి రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాజ్ వేకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పూర్తిగా కొట్టుకుపోయిన రెడ్డిగణపవరం కాజ్ వేకు అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేశారు.

రామిలేరు వాగులో యువతి గల్లంతు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

చర్చికి వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరిన యువతి వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తూ గల్లంతైంది. గమనించిన యువకులు ఆమెను రక్షించేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని పోతురెడ్డిపల్లి గ్రామపంచాయతీ శివారు మర్రికుంట గ్రామానికి చెందిన బడిపాటి సర్వేశ్వరరావు, రమణ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సర్వేశ్వరరావు చిరు వ్యాపారి కాగా రమణ ఒక ఇంట్లో పని చేస్తుంది. వీరి పెద్ద కుమార్తె ఇంటి వద్దే ఉంటుంది. చిన కుమార్తె నీరజ(20) నూజివీడు సిద్ధార్థ కళాశాలలో బి ఫార్మసీ చదువుతుంది. ఈ క్రమంలో నీరజ ఆదివారం ఉదయం చర్చికి వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరింది. దారిలో ఉధృతంగా వస్తున్న రామిలేరు వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తూ వాగులో పడిపోయింది. ఇది గమనించిన యువకులు ఆమెను రక్షించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఉధృతి ఎక్కువగా ఉండడంతో గల్లంతైంది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నూజివీడు రూరల్ సిఐ రామకృష్ణ, సబ్ కలెక్టర్ వినూత్న బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. విద్యార్థిని నీరజ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను రాంగంలోకి దింపినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.

నీరజ (ఫైల్‌ఫొటో)

చెన్నాపురంలో గల్లంతైన ఇద్దరిలో ఒకరి మృతదేహం లభ్యం

మరో మహిళ కోసం ముమ్మరంగా గాలింపు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

చెన్నాపురం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలో పడి గల్లంతైన ఇద్దరి మహిళా కూలీల్లో ఒకరు పాలడుగుల చెన్నమ్మ (55) మృతదేహం అనంతారం చెక్ డ్యామ్ సమీపంలో ఆదివారం ఉదయం లభ్యమైంది. మరో మహిళ వరలక్ష్మి జాడ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. అటు తెలంగాణ పోలీసులతో పాటు పోలవరం డిఎస్‌పి ఎం.వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు క్రాంతికుమార్, నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌డిఆర్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది సహాయంతో రాత్రి సమయంలో కూడా సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. చెన్నమ్మ మృతదేహానికి అశ్వారావుపేట ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

బాధితులకు ఎంఎల్ఎ బాలరాజు పరామర్శ

వాగులో గల్లంతై మృతి చెందిన చెన్నమ్మ కుటుంబ సభ్యులను పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు పరామర్శించారు. అనంతరం వాగు వద్ద గాలింపు చర్యలను పరిశీలించారు. ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

నేవీ ఆయుధ కర్మాగారాన్ని నిలిపివేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణం చేపట్టనున్న నేవీ ఆయుధ కర్మాగారాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. బుట్టాయగూడెంలో జిల్లా సమావేశం ఆదివారం జరిగింది. గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, ధర్మల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేవీ ఆయుధ కర్మాగారం 1600 ఎకరాల్లోని చేపట్టనున్నట్లు మరోసారి ముందుకు తీసుకొచ్చిందని తెలిపారు. మూడు సార్లు గ్రామసభ వ్యతిరేకించి తీర్మానాలు చేసినప్పటికీ లెక్కజేయకుండా స్థానిక చిర్రి బాలరాజు మరలా తీసుకురావడంలో ఉన్న ఆంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను పాల్గొన్న గ్రామసభలో పంచాయతీ ప్రజలందరూ ఏకగ్రీవంగా ఆయుధ కర్మాగారం వద్దని వ్యతిరేకిస్తూ తీర్మానం చేస్తే ఎంఎల్ఎ మాత్రం స్వప్రయోజనాల కోసం వంకావారిగూడెం గ్రామస్తులను ఉద్యోగాల పేరుతో మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న టిడిపి నాయకులు కూటమి ప్రభుత్వంలో సమర్థిస్తోందని తెలిపారు. ఆనాడు పోరాటంలో టిడిపి, జనసేన నాయకులు కలిసి పాల్గొని ఇప్పుడు తమ ప్రభుత్వంలో నేవీ ఆయుధ కర్మాగారం తీసుకురావడం ఎవరి ప్రయోజనాలు కోసమని ప్రశ్నించారు. ఎంఎల్ఎ నేవీ ఆయుధ కర్మాగారం వల్ల ఎటువంటి నష్టాలూ ఉండబోవనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఆయుధాల్లో వాడే రసాయనిక నీరు భూమి కాలుష్యం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. భూసారం తగ్గిపోయి వ్యవసాయ పంటలపై దాని ప్రభావం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు పోలోజు నాగేశ్వరరావు, తెల్లం దుర్గారావు, కారం భాస్కరరావు ఉన్నారు.

మాట్లాడుతున్న ధర్మల రమేష్

ఆర్‌జియుకెటిలో గేట్ శిక్షణ కోసం ప్రత్యేక పరీక్ష

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆర్‌జియుకెటిలోని హయ్యర్ ఎడ్యుకేషన్, కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ సెల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12వ తేదీన బిటెక్ విద్యార్థుల కోసం ఎస్ అకాడమీతో కలిసి ఒక ఎంపిక పరీక్షను నిర్వహించారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ పరీక్షకు నాలుగు క్యాంపస్‌ల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ఈ శిక్షణను ఉచితంగా అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌జియుకెటి రిజిస్ట్రార్, నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి డాక్టర్ లక్ష్మణరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డీన్ అకడమిక్స్ దువ్వూరి శ్రావణి, ఇఐటిపి డీన్ పి.శ్యామ్, డీన్ అకడమిక్స్ డాక్టర్ సాదు చిరంజీవి, హెచ్ఇసి, సిఇసి సెల్ సెంట్రల్ కో-ఆర్డినేటర్ ఎం.రామకృష్ణ, నూజివీడు క్యాపస్ కో-ఆర్డినేటర్ ప్రియాంక, ఇంకా ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



గేట్ శిక్షణ కోసం ప్రత్యేక పరీక్ష రాస్తున్న విద్యార్థులు

తేజ లాంటి యువ ఇంజినీర్లు అవసరం

ప్రముఖ సివిల్ ఇంజినీర్ ఎస్.తేజవెంకటనారాయణ

ప్రజాశక్తి – ఏలూరు

దేశ అభివృద్ధికి ఆచరణాత్మక ఇంజినీర్ అయిన తేజ లాంటి యువ ఇంజినీర్ల అవశ్యకత ఎంతో ఉందని ప్రముఖ సివిల్ ఇంజినీర్ డాక్టర్ ఎస్.తేజవెంకటనారాయణ తెలిపారు. దేశ ప్రగతికి ఉపయోగపడేటట్లు నేటి తరం ఇంజినీరింగ్ టీచింగ్ లెర్నింగ్ మెథడాలజీ మారాలని, అది పారిశ్రామికంగా ఉపయోగపడి దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని చెప్పారు. ఇండియన్ ఇంజినీరింగ్ కాంగ్రెస్, తమిళనాడు స్టేట్ సెంటర్, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ద్వారా జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో తన రీసెర్చ్ పేపర్ ప్రెజెంటేషన్‌లో ప్రసంగించారు. ఈ ప్రెజెంటేషన్ తేజ చెప్పిన అభిప్రాయాలతో నిర్వాహకులు కాన్ఫరెన్స్ ప్రతినిధులు అంగీకరించారు. ఏలూరుకు చెందిన శ్రీ సోమా కన్‌స్ట్రక్షన్స్ అండ్ కన్సల్టెంట్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఇంజినీర్ డాక్టర్ తేజ సూరత్ 2024లో ఉత్తమ ఇంజినీర్ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన హిందూ దినపత్రిక, రామోజీ వారి ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే సందర్భంగా తిరుపతిలోని శ్రీ పద్మావతి ఉమెన్స్ యూనివర్సిటీలో ది బెస్ట్ ఇంజినీర్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఇంజినీర్ అవార్డు అందుకోవడం మహదానందంగా ఉందన్నారు. భారతదేశ మొట్ట మొదటి ఇంజినీర్ అయిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజున ఇంజినీర్స్ దినోత్సవం ప్రతి ఏటా జరుగుతుందన్నారు. 1968లో భారత ప్రభుత్వం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజినీర్స్ డేగా ప్రకటించిందన్నారు. ఆనకట్ల నుంచి జల విద్యుత్ ప్రాజెక్టుల వరకు ఆయన చీఫ్ ఇంజినీర్‌గా అనేక అద్భుతాల నిర్మాణాలను పర్యవేక్షించారన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం ఇంజినీరింగ్ స్థిరమైన విధానంతో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా పరిష్కారాలను రూపొందించడానికి ఇంజినీర్లను ప్రోత్సాహించడం కోసం ఈ అవార్డులు అందిస్తున్నాయన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల చాలా ఉత్సాహం వచ్చిందన్నారు. ఉత్తమ ఇంజినీర్ అవార్డు అందుకున్న డాక్టర్ తేజ సూరత్‌ను పలువురు అభినందించారు.

ఉధృతి తగ్గేవరకూ వాగులు దాటొద్దు : ఎస్ఐ

ప్రజాశక్తి – టి.నరసాపురం

భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ఉధృతి తగ్గేవరకు వాహనదారులు వాటిని దాటే ప్రయత్నాలు చేయొద్దని ఎస్ఐ ఎం.జయబాబు హెచ్చరించారు. మండలంలోని దుర్గ గుడి వద్ద జలజాగు, బండివారిగూడెం సమీపంలో ఉన్న ముగ్గురాళ్ల వాగు, అప్పలరాజుగూడెం సమీపంలో ఎర్రకాలువలు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న క్రమంలో జీలుగుమిల్లి సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ ఎం.జయబాబు, సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో స్థానిక వాగుల వద్ద రోడ్డు మార్గాలను నిర్బంధించి రాకపోకలు నిలిపివేశారు. ప్రమాదాల నివారణకు భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను ప్రజలు దాటే సాహసం చేయవద్దని చెప్పారు.

16న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి – టి.నరసాపురం

ఈ నెల 16న తేదీన స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ జి.నగరాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపిపి దారబోయిన ఉష్ణ అధ్యక్షత వహిస్తారని ఆమె తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి – ఉంగుటూరు

ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని నారాయణపురం మహాత్మ గాంధీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ జువాలజీ అధ్యాపకుడు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బెజాగం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తిరుపతి ఆఫీసర్స్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ ఆడిటోరియంలో 2025 – 2028 కాలవ్యవధికి సంబంధించి ఆదివారం జిజెఎల్ఎ (గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్) రాష్ట్ర కార్యవర్గ నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. రాష్ట్రంలో అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు ఈ ఎన్నిక సమావేశంలో పాల్గొన్నారు. డాక్టర్ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనివాసును పలువురు అభినందించారు.

బలివే ఆలయ ధర్మకర్తగా శ్యామలరావు

ప్రజాశక్తి – ముసునూరు

బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తగా బొమ్మకంటి శ్యామలరావు నియమితులైనట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి పామర్తి సీతారామయ్య తెలిపారు. బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆయన ఇ.ఒ. విలేకర్లతో మాట్లాడారు. అధ్యక్షులు బొమ్మకంటి శ్యామలరావు, మెంబర్లుగా జి.గురునాథం, గుడివాడ వెంకటేశ్వరరావు, జి.కనకమ్మ, ఎ.మల్లిక, ఎస్.నాగదుర్గ, డి.పద్మావతి, కె.అన్నవరం, పి.నాగేశ్వరరావు నియమిలైనట్లు చెప్పారు. మాజీ అఫీషియో మెంబర్ ఆలయ అర్చకులు తోలేటి అరుణ భాస్కరరావులను నియమించనున్నట్లు చెప్పారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈనెల 24వ తేదీన ఉంటుందని తెలిపారు.

పట్టెన్నపాలెం బ్రిడ్జి వద్ద కాజ్ వే ప్రారంభం

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

మండలంలోని పట్టెన్నపాలెంలో బ్రిడ్జి వద్ద రూ.73 లక్షలతో నిర్మించిన కాజ్ వేను చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్, పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు ప్రారంభించారు. దాదాపు 25 గ్రామాలను అనుసంధానం చేసే పట్టెన్నపాలెం కాజ్ వేను ప్రారంభించడంతో చుట్టుపక్కల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. చింతలపూడి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు, పోలవరం నియోజకవర్గంలోని గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలోని మరికొన్ని గ్రామాలకు అనుసంధానం చేసే ఈ కాజ్ వే నిర్మాణం ఆవశ్యకత గుర్తించిన ఎంఎల్ఎ రోషన్‌కుమార్ త్వరగా పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయాలని భావించి రెడ్డిగణపవరం, శ్రీనివాసపురం గ్రామాల మధ్య ఆదివారం ప్రారంభించారని స్థానిక నేతలు చెప్పారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి పట్టెన్నపాలెం వంతెన నిర్మాణాన్ని కూడా త్వరలో పూర్తి చేస్తామని ఎంఎల్ఎ రోషన్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, జెడ్‌పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకా ఈశ్వరయ్య, టిడిపి రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు, ఆకుల రాకేష్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

16న ఏలూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి – ఏలూరు

జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కేరీర్ సర్వీస్ (ఎన్‌సిఎస్), సెట్‌వెల్ ఏలూరు సంయుక్తంగా ఈ నెల 16వ తేదీ ఉదయం పది గంటలకు కలెక్టరేట్ కాంపౌండులోని సెట్‌వెల్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వి.వరలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో రాయల్ ఎన్‌ఫీల్డ్, టాటా ఎలక్ట్రానిక్స్, ఎన్ఎస్.ఇన్స్ట్రుమెంట్స్, కాల్గేటు పామోలివ్, భారతి ఆక్సా లైఫ్ ఇన్సూరెన్స్, తదితర అనేక ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయని తెలిపారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ చెన్నైలో ఆపరేటర్ (ఎన్ఎపిఎస్) పోస్టులకు డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ అర్హత కలిగిన అభ్యర్థులను నియమించుకోనుందని, వయసు 18 నుంచి 23 మధ్య ఉండాలని, జీతం రూ.16,500 నుంచి రూ.19,500 ఉంటుందన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్ (మహిళలకే) హొసూర్‌లో ఆపరేటర్, అసెంబ్లీ లైను ఉద్యోగాలకు డిగ్రీ, ఇంటర్ అర్హత ఉన్న మహిళలను తీసుకోనుందని, జీతం రూ.18,092, ఉచిత భోజనం, వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారని, వయసు 18 నుంచి 26 మధ్య ఉండాలని తెలిపారు. ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ శ్రీ సిటీలో ఆపరేటర్ పోస్టులకు డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తుందని, జీతం రూ.14 వేల నుంచి రూ.16,500 ఉంటుందని, వయస్సు 18 నుంచి 26 మధ్య ఉండాలని తెలిపారు. కాల్గేట్ పామోలివ్ సంస్థ శ్రీ సిటీలో ఆపరేటర్ ఉద్యోగాలకు రెండేళ్ల ఐటిఐ అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తుందని, వయసు 18 నుంచి 25 మధ్య ఉండాలని, జీతం రూ.14,500 ఇస్తారని తెలిపారు. భారతి ఆక్సా లైఫ్ ఇన్సూరెన్స్ ఏలూరులో డెవలప్‌మెంటు ఆఫీసర్స్ పోస్టులకు డిగ్రీ (ఏదైనా డిసిప్లిన్) అర్హత కలిగిన అభ్యర్థులను నియమించుకోనుందని, జీతం రూ.15 వేల నుంచి రూ.30 వేలు (ఇన్సెంటివ్స్‌తో) ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఫార్మల్ డ్రస్ కోడ్‌లో హాజరుకావాలని, అవసరమైన డాక్యుమెంట్స్ రెజ్యూమ్ తీసుకురావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం bit.ly/ncsregisterలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు bit.ly/ncs-eluru-wg, employment.ap.gov.in వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయని తెలిపారు. యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, స్వయం ప్రతిభతో ఉద్యోగ అవకాశం పొంది, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు.

నేరాలు – ఘోరాలు

రెండు బైక్‌లు ఢీకొని ఒకరు మృతి

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి – కొయ్యలగూడెం

మండలంలోని అచ్యుతాపురం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఇద్దరు గాయాలపాలయ్యారు. ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రికి చెందిన నల్లమాటి రాంబాబు (58) బైక్‌పై కొయ్యలగూడెం వ్యాపారం నిమిత్తం వచ్చి తిరిగి రాజమండ్రి బయలుదేరాడు. గోపాలపురం మండలం బుచ్చంపేట నుంచి తామా శ్రీరామ్ తన తల్లితో కలిసి బైక్‌పై కొయ్యలగూడెం వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో రెండు బైక్‌లు అచ్చుతాపురం వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రాంబాబు తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన శ్రీరామ్‌ను, అతని తల్లిని 108 సిబ్బంది కొయ్యలగూడెం పిహెచ్‌సికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి నుంచి జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి

ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190

పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 62/2025

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's Palakollu Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

NUNNABOINA PRASAD & others ...Opponents

OPP2. Kavuru Vv Satyanarayana S/O Rajeswarara varaprasadh 12-4 Sundarayya Colony Palakoderu Manadal Srungavruksham WG Dist.

OPP3. Kavuru Venu S/O Balanageswa Rao 12-173 Bantumilli Srungavru ksham W G Dist AP.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2,OP3 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 53/2021

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's Palakollu Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

MOLLETI ARUNA & Others ...Respondents/Opponents

OPP2. Guduri Dora Sesha Giridhar S/o G. Narasimha Murthy, Hindu, Male, a/a 52 Years, R/o D.No: 2-85, APHB Colony, Bhimavaram, W.G.Dt.

OPP3. Yarakaraju Satyanarayana Raju S/o Y. Narendra Raju, Hindu, Male, a/a 46 Years, R/o D.No: 6-125, Panchayati Road, Konithiwada, W.G.Dt.

OPP5. Medavarapu Venkata Narasimha Murthy S/o M. Subrahmanyam, Hindu, Male, a/a 31 Years, R/o D.No: Flat No. T2, Udaya Siva Sai Towers, Youth Club Road, Narasimhapuram.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2,OP3,OP5, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 131/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

UNGARALA PITAJI & others ...Respondents/Opponents

OPP1. Ungarala Pitaji S/o Dilip Kumar D.No 7-119/1, Pallavapalem Mogalthur Mandalam, West Godavari Dist, AP,

OPP2. Kumpatla Sri Durga Prasad S/o Trimurthulu D No 8-241, Mallam vari Meraka Perupalam, Mogalthur Mandalam, West Godavari Dist.

OPP3. Dasari Naga Mutalu S/o Narasimha Rao D.No 1-73/2, Main Road Madugu Polavaram, Veeravasaram Mandalam, Konithiwada, West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1,OP2,OP3, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 52/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's Palakollu Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

VATALA SRINIVASARAO & others ...Respondents/Opponents

Description of the Opponents:

OPP2, Bainapalem Thrimurthulu S/O Narasimhaswamy, D. No 4- 42, Bainapalem, LB Charla Post, Narsapuram, W G Dist.

OPP3. Kola Satya Srikanth S/O Suryanarayana D.No 4-5-43 Kotavardha Palem Near Kondalamma Temple Narasapuram WG Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2,OP3,అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 63/2025

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's Palakollu Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

GANDHAM SAI TEJA & others ...Respondents/Opponents

OPP1. Gandham Saiteja D/o. Gandham Veera Satya Narayana. House No: 1-86 Bhogi Reddy Vari Street Yanamadurru WG Dist AP.

OPP2. Kommula Dinesh Babu S/O Trinadh Babu 4-105.PP Road Siva Devuni Chikkala Veeravasaram WG Dist.

OPP3. Kommula Nageswari W/o Trinadh Babu 4-105.P P Road Siva Devuni Chikkala Veeravasaram WG Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్OP1, OP2,OP3 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 64/2025

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's Palakollu Branch Assistant Manager (Legal) ...Disputant

VERSUSS

LOKESH KUMAR & others ...Opponents

OPP1. Siddani Lokesh Kumar S/o Gnana Koteswara Rao 4-86/1 Near Water Tank Main Road Baggeswaram Palakollu WG Dist AP.

OPP3. Thota Jaya Rangarajeswari DNO: 24-7-2 Mark Pet, Palakollu, WG Dist AP.

OPP4. Dasari Suseela Devi W/o Chakapathi Rao D.NO 5-3-6, Near Ramalayam Rama rao peta, Palakollu, W.G.Dt.

OPP5. Siddani Koti Veerabhadram S/o Gaugaiah, D.NO 4-86/1, Baggeswaram Palakollu, (M), W.G.Dt.

పై నంబరు దావాలో అపోనెంట్స్OP1, OP3,OP4,OP5 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 132/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUSA

Azharullabaig Mohammad & others ...Respondents/Opponents

OPP1. Azharullabaig Mohammad C/o Khalilulla Baig D.No 5-60, main Road Taduvai, jangareddy Gudem West Godavari Dist.

OPP2. Mohammad Noorjahan W/o Md Khalilulla Baigh D No 5-60 Main Road Taduvai Center Taduvai Jangareddigudem, West Godavari Dist.

OPP4. Bazaaru Venkata Rama Krishna S/o Venkata Ratna Kumar D No 2-10-3 Sivarao Peta Back Side Sanitary Office Bhimavram-2, West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1,OP2,OP4, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 138/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager (Legal) ...Disputant

VERSUSNACHU RAJESWARI & others ...Respondents/Opponents

OPP3. Mohammad Noorjahan W/o Md Khalilulla Baigh D No 5-60 Main Road Taduvai Center Taduvai Jangareddigudem, West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP3, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 60/2025

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's Palakollu Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

KAVURU KRISHNA NAGA LAKSHMI & others ...Opponents

OPP3. Tirumani Bala Yesu S/O Tirumani Venkateswararao House No: 2-202 Mallapallavapalem Perupalem WG Dist AP.

OPP4. Peddi Naga Ramavara Prasad S/O Venkateswararao 12-11-15/1 Vasanthala vari Street, Gunupudi, Bhimavaram, Muncipality WG Dist

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP3,OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 130/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

THALUPURI BALAJI & others. ...Rwspondents/Opponents

OPP1. Thalupuri Balaji S/o Ramulu D No 3-161/1, Rajakula Vari Street ,Bhimavram West Godavari Dist.

OPP2. Vagvala Tirumala Rao S/o Pandu Ranga Rao D No 5-154, Sagarlapeta Near Water Tank, Chataparru, Eluru West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1,OP2, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No.134/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager (Legal) ...Disputant

VERSUS

GRANDHI BHARATHI NAGAVALLI SIVA JYOTHI & Other ...Respondents/Opponents

OPP1. Grandhi Bharathi Nagavalli Siva Jyothi w/o Naga Srinivasa Rao D No 55-9-11, A VS Colony, Palakollu, Palakollu Mandalam West Godavari Dist.

OPP2. Chinnam Vijaya Kumar S/o Prakasa Rao D No 22-4-1/1,Ward No 21, Peda Peta, Bhimavaram, West Godavari Dist.

OPP3. Mallabathula Rama Rao S/o Ramulu Satyanarayanapuram, Near Veduru Dipo, Jangareddygudem, West Godavari Dist D.No 5-83, Srinivasapuram

OPP4. Grandhi Srinivasa Rao W/o Venkata Reddy, D No 55-9-11, A VS Colony Palakollu, Palakollu Mandalam West Godavari Dist.

OPP5. Ayitham Srinivas S/o Satyanarayana D No 10-124, Akanavari Palam, Mogalthur Thota, Ramannavari Mandalam, West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1 ,OP2 OP3,OP4,OP5 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 58/2025

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's Palakollu Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

MALLADI PURNA PUSKALA DEVI & others. ...Respondents/Opponents

OPP2. Chellaboina Naresh S/O CH. Nageswara Rao 2-119/2 High School Road, Rayakudhuru, Veeravasaram Mandalam, W G Dist AP.

OPP3. Chinthapalli Rathnam S/O Abraham 11-105 Kommugudem Kamavarapu kota W G Dist AP.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2,OP3 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 133/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

CHIACHINADA SIVA KRISHNA & others. ...Respondents/Opponents

OPP1. Chinchinada Siva Krishna S/o Venkata Ramana D No 7-86, Turpu Cheruve Center, Near East Water Tank, Veeravasam, Veeravasaram Mandalam, West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 129/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager (Legal) ...Disputant

VERSUS

NACHU NAGA SIREESHA & others ...Respondents/Opponents

OPP3. Chinnam Vijay Kumar C/o Prakash Rao D No 22-4-1/1, Ward No 21, Peda Peta, Bhimavram, West Godavari Dist.

OPP4. Mahammad Basheera Bhanu D/o Mahammad Mahaboob Pasha,D No 15-20-4/4, Muslim Street Street No 05, Bhimavaram, West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP3,OP4, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 136/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUSMANDELA PHANI KUMAR & others ...Respondents/Opponents

OPP1. Mandela Phani Kumar S/o Venkateswara Rao D No -4-5-49, Kondalamma Temple Street, 8th Ward Kotavadda Palem Narsapuram West Godavari Dist.

OPP2. Chinta Rama Venkata Subba Rao S/o Venkata Swamy D No 2-5-12, Annapurna Cinema Veedhi, Ward No 01, Narsapuram West Godavari Dist.

OPP3. Vatala Srinivasa Rao S/o Achniyya D No 7-13-32, Nandamuri Colony ,Ward No 09, Narasapuram West Godavari Dist.

OPP4. Mandela Sai Suresh S/o Venkateswara Rao D No -4-5-49, Kondalamma Temple Street, 8th Ward Kotavadda Palem, Narsapuram West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1,OP2,OP3,OP4, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 139/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

PALA SRI MANGA & others ...Respondents/Opponents

OPP3. Kavadi Satyanarayana S/o Pullayya D.No 1-137(2) Uttarapalam Valluru Achanta mandalam West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP3, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 137/2024

Between:-

M/s. Shriram Chits (India) Private Limited., ELURU Zone, Rep by it's BHIMAVARAM Branch Assistant Manager(Legal) ...Disputant

VERSUS

CHIACHINADA SIVA KRISHNA & others ...Respondents/Opponents

OPP1. Chinchinada Siva Krishna S/o Venkata Ramana D No 7-86, Turpu Cheruve Center, Near East Water Tank, Veeravasam, Veeravasaram Mandalam, West Godavari Dist.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1, అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం ది. 26-09-2025 వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్ /ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 26-09-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్

E.SRINIVASA BABU
Advocate, Eluru

డాక్యుమెంట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, నర్సాపురం, వార్డు నెంబర్ 26. జగన్నాథ స్వామి దేవాలయం దగ్గర, రుస్తుంబాద్, డోర్ నెంబర్ 16-1-1 కు చెందిన కాపురస్తుడు, ప్రస్తుతం గుంటూరు సిటీ, సాయిబాబా రోడ్, హనుమయ్య నగర్, 5వ లైన్, డోర్ నెంబర్ 4-6-230 గ్రామానికి చెందిన, నెక్కంటి రామారావు (లేట్), కుమారుడు నెక్కంటి అప్పారావు కు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెంబర్: 4099/ 2016. లింకు దస్తావేజు: 3116/2016, 3917/2016, 338/1987. నర్సాపురం రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో సదరు డాక్యుమెంట్ జిరాక్స్ తీయించుకొని వస్తుండగా సదరు దస్తావేజులు ఉన్న ఫైల్ మార్గంమధ్యలో పడిపోయినది. కావున సదరు డాక్యుమెంట్, ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు అందజేయవలసిందిగా కోరుచున్నాం.

నెక్కంటి అప్పారావు
గుంటూరు సిటీ, సాయిబాబా రోడ్,
హనుమయ్య నగర్, 5వ లైన్, డోర్ నెం: 4-6-230
సెల్ నెం: 94408 96512

మహారాజశ్రీ తణుకు నాల్గవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S.No. 29/2021

Between:

తాడి వెంకట శ్రీనివాస రెడ్డి ...వాది

మరియు

1. గుండా ప్రతిమ & Ors ...ప్రతివాదులు

టు:
గుండా ప్రతిమ

పై గ్రంధములో వాది తనకు ప్రతివాదులు నుండి రావలసిన బాకీ రాబట్టుకొనే నిమిత్తం దాఖలు చేసినారని, సదరు దావాలో మొదటి ప్రతివాది ఐన మీకు కోర్ట్ ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను, సదరు సమన్లు అందుకోకుండా కాలయాపన చేయుచున్నారని, అందుచేత నోటీసు పేపర్ ద్వారా అమలు చేయవలెనని ఆర్డర్ వేసినందున, సదరు ప్రతివాది **ది. 24-09-2025 సం. తేదిన** పై కోర్ట్ నందు హాజరై స్వయంగా గాని, వకీలు ద్వారా గానీ తమ వాదనలు తెలియజేయవలసినది గాను లేని యడల సదరు దావా సదరు ప్రతివాది పరోక్షమున తీర్మానించెదరని యిందుమూలముగా తెలియచేయడమైనది.

V.S.R.Deekshitulu
Tanuku Advocate, Tanuku
Dt. 15-09-2025 Cell: 93467 00133

మహారాజశ్రీ భీమవరం 1st అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి

E.A.No.63/2025 in E.P.No.27/2023 in O.S.442/2022

DHR : గ్రంధి శ్రీదేవి కళ్యాణి
JDR : 1.బత్తిన ఝాన్సీ ముకులదేవి
2.బత్తిన గణపతి వెంకట సాయి మణికంఠ

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీమతి గ్రంధి శ్రీదేవి కళ్యాణి, W/o.శ్రీనివాసరావు గారు బత్తిన వీర వెంకట రమణ గారి బాకి నిమిత్తము వారసులైన బత్తిన ఝాన్సీ ముకుల దేవి మరియు గణపతి వెంకటసాయి మణికంఠలపై డిక్రీ పొందినారు. అ డిక్రీ అమలుపై శ్రీకోర్టులో E.P.27/2023లో పిటిషను వేసియున్నారు. కాని మీరు ఇరువురు చాలాకాలం నుండి కోర్టు సమన్లు తీసుకోవడం లేదు. దాని వల్ల సమన్లు అమలు కావడంలేదు. కావున ది.13-10-2025 ఉదయం 10 గం॥లకు శ్రీ భీమవరం 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు హాజరు కావలెను. లేని యెడల కోర్టులో మీపై ఇచ్చిన వ్యతిరేక ఆర్డర్లపై బాధ్యత వహించవలెను.

ఎన్.రమేష్, అడ్వకేట్,
పెద్దాడ వారి వీధి,
భీమవరం శ్రీ రామపురం, భీమవరం.
తేది.12-09-2025 సెల్: 9849114888